ప్రజాశక్తి

శుక్రవారం 5 జనవరి 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అమర్ స్వయంకృతాపరాధం

- ప్రజల్లో కోల్పోయిన పట్టు
- స్థానిక నాయకత్వంతో పెరిగిన దూరం
- చుట్టుముట్టిన భూ ఆక్రమణ ఆరోపణలు
- నియోజకవర్గంలో కానరాని అభివృద్ధి
- లోపాలను గుర్తించి సరిచేసుకోలేక అవస్థలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని ఇద్దరు మంత్రుల్లో అనకాపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్థానంలో సమన్వయకర్తగా మలసాల భరత్‌కుమార్‌ను నియమించి, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడును వి.మాడుగుల నుంచి యథాతథంగా కొనసాగించడం వెనుక కారణాలేంటి ? ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నమ్మిన వ్యక్తుల్లో ఒకరైన అమర్‌కు ఈ అవమానం ఎందుకు జరిగింది ? ముత్యాలనాయుడుకు ఆ గౌరవం ఎందుకు దక్కింది ? అమర్‌కు నియోజకవర్గం వదిలి వెళ్లాల్సిన పరిస్థితులెందుకు వచ్చాయి ? అమర్ అవధులు దాటి వ్యవహరించడం వల్ల నియోజకవర్గ ప్రజల్లో పట్టు కోల్పోయారా ? బుధవారం జరిగిన భరత్‌కుమార్ పరిచయ సభలో ఉద్వేగానికిలోనై ఏడ్వాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది ? ఇటువంటి ప్రశ్నలే జిల్లాలో ఇప్పుడు ఎక్కడ చూసినా వినిపిస్తున్నాయి. దీనికి సాక్షాత్తు అధికార పార్టీ నాయకులే సమాధానమిస్తూ.. 'లోపాలను సరిచేసుకోక... రాజకీయంగా వచ్చిన మంచి అవకాశాన్ని అమర్ జారవిడుచుకున్నారు' అని అంటున్నారు.

పార్టీ పదవులు అనుభవిస్తూ అవినీతిపరులన్న ముద్రలున్నవారిని, రియల్ ఎస్టేట్ వ్యాపారులను ప్రోత్సహించి, ప్రజలతో సంబంధాలున్న ప్రజాప్రతినిధులను, నాయకులను దూరం చేసుకున్నారన్న విమర్శలు అమర్‌పై ఎంతోకాలంగా వున్నాయి. అనకాపల్లి నియోజకవర్గంతో సంబంధంలేని మునగపాక మండలంలోని ఒక వ్యక్తికి ఇచ్చిన ప్రాధాన్యత నియోజకవర్గంలోని సర్పంచ్, ఎంపిటిసి, ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ఇవ్వకపోవడాన్ని పలువురు జీర్ణించుకోలేకపోయారు. అమర్ తన సామాజిక తరగతిని అంటిపెట్టుకొని, మిగిలిన వారిని దూరం చేసుకున్నారు. అందరినీ కలుపుకొని వెళ్లలేకపోవడంతో మంత్రి వ్యవహారశైలి పట్ల సొంత పార్టీలోనే అసంతృప్తి క్రమంగా పెరిగింది. రెండోసారి మంత్రివర్గ విస్తరణలో వచ్చిన మంత్రి పదవిని నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించుకోలేకపోయారు. నేలవిడిచి సాముచేసినట్లు క్షేత్రస్థాయిలో తన విజయానికి పనిచేసిన నాయకులను వదిలిపెట్టడంతో టిక్కెట్ ఇచ్చినా అమర్ గెలవరన్న వ్యాఖ్యానాలు కొన్ని నెలలుగా విన్పించడం ఆరంభించాయి. భూ ఆక్రమణలు, అనుచరుల భూ దందాలపై అనేక ఆరోపణలను అమర్ ఎదుర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చే కంటే అధికార దర్పం ప్రదర్శించారు. తన తప్పిదాలను గుర్తించి, సరిదిద్దుకొనే ప్రయత్నం కంటే విమర్శలకు మిగతా 2లో..

మంత్రి గుడివాడ అమర్‌నాథ్

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పరుషోత్తం రూపాలా

సాగర పరిక్రమతో మత్స్యకారులకు మేలు

కేంద్ర మత్స్య, పశుసంవర్థక శాఖ మంత్రి పరుషోత్తం రూపాలా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

సాగర పరిక్రమ కార్యక్రమంతో మత్స్యకారులకు తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు రానున్నాయని, మరింత ఆర్థిక భరోసా లభించనుందని కేంద్ర మత్స్య, పశు సంవర్థక శాఖ మంత్రి పరుషోత్తం రూపాలా పేర్కొన్నారు. ఫిషింగ్ హార్బర్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన 10వ సాగర పరిక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. తన పర్యటనలో భాగంగా తీరప్రాంతాల్లోని బాగా పనిచేసే ఫార్మసికల్, ఫిష్ ఫీడ్ అసోసియేషన్, ఎక్స్పోర్ట్ అసోసియేషన్, ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, నేచురల్ అసోసియేషన్ల వద్దకు స్వయంగా వెళ్లి వారి కష్టాలు తెలుసుకున్నానని, వాటికి పరిష్కార మార్గాలు కనుక్కొని వెంటనే అమలు చేస్తానని అన్నారు. మహిళా మత్స్యకారులకు చేయూతనిస్తామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు గతంలో వ్యవసాయం వరకే ఉండేదని, ఇప్పుడు మత్స్యకారులకు కూడా పెద్ద ఎత్తున కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేస్తున్నామని గుర్తు చేశారు. తొలుత ఆయన ఫిషింగ్ హార్బర్‌లోని 11వ జెట్టీని పరిశీలించారు. 39 మంది మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ద్వారా రూ.23.50 లక్షల రుణాల నమూనా చెక్కును అందజేశారు. అలాగే ఒక చేపల రవాణా వాహనం, ఐస్ బాక్సులు మిగతా 2లో..

పిల్లల్లో అరుదైన వ్యాధులపై సమీక్ష

▶ వార్త 2లో..

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

▶ వార్త 2లో..

రసూల్ డెక్కర్ పరిశ్రమలో కార్మికుడు మృతి

▶ వార్త 6లో..

ఫెస్టివల్ వేదిక వద్ద యువతుల సందడి

నేటి నుంచి ఎయులో యువభేరి

ఐదు రోజులపాటు సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్

వార్త 3లో..

ఉద్యోగాలు ఊడగొడతాం..!

- వారం చూస్తాం.. టెర్మినేషన్ చేస్తాం..
- సమగ్రశిక్ష సిబ్బందిని లొంగదీసుకునే యత్నాల్లో ప్రభుత్వం
- ఉద్యమిస్తున్నందుకు షోకాజ్‌లు
- అయినప్పటికీ జడవని ఉద్యోగులు
- నేడు చలో విజయవాడ - ఎస్‌పిడి కార్యాలయ ముట్టడి

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

చిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతాపాన్ని చూపిస్తోంది. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కొద్ది రోజులుగా ఉద్యమిస్తుంటే పలు రకాలుగా బెదిరిస్తూ లొంగదీసుకునే యత్నాలకు పాల్పడుతోంది. అయిప్పటికీ వెరవక శుక్రవారం విజయవాడ పడమటలోగల రాష్ట్ర విద్యాశాఖ ఎస్‌పిడి కార్యాలయానికి వెళ్లి తమ ఆందోళనను తెలియజేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు సిద్ధమయ్యారు. వారిని ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నాల్లో పోలీసులను ప్రభుత్వం రంగంలోకి దింపింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, మండల, పట్టణ కేంద్రాలకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు వచ్చాయి. రాష్ట్ర స్థాయి అధికారులను ఆయా జిల్లాలకు పర్యటనలకు పంపుతూ విద్యాశాఖ, కెజిబివి, సమగ్ర శిక్ష అభియాన్ అధికారులతో సమీక్షలు జరుపుతూ 'ఉద్యోగాలు ఊడగొడతాం' అంటూ హెచ్చరికలు పంపడం పట్ల ప్రభుత్వ తీరుపై సామాన్య ప్రజానీకం నుంచీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సమగ్ర శిక్షలో పనిచేసే సిఆర్‌పిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్‌లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు.. ఇలా అన్ని తరగతుల సిబ్బందికీ పేరు పేరునా గురువారం షోకాజ్ నోటీసులను మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

అమర్ స్వయంకృతాపరాధం

అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వీటికి తోడు నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవడం, ఉన్న కొద్ది సమయంలోనైనా నాయకులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను విని పరిష్కరించే చొరవ తీసుకోకపోవడం, విశాఖ నగరంలోని తన ఇంటికి వెళ్లిన గ్రామ స్థాయి నాయకత్వానికి కనీస విలువ ఇవ్వకపోవడం వంటి బలహీనతలు ఆయనకు రెండోసారి అనకాపల్లి నుంచి పోటీ చేసేందుకు అర్హతకోల్పోయేలా చేశాయి.

ముత్యాలనాయుడు తనకు మంత్రి పదవి లభించిన తరువాత తన నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రజలకు కాసింత దగ్గరగా వున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వ బలహీనతలను రాజకీయంగా బలమైన శక్తిగా ఆయన మల్చుకోగలిగారు. సర్వేల్లో ముత్యాలనాయుడు పట్ల వున్న సానుకూలత అమర్ పట్ల లేకపోవడంతో అనివార్యంగా అనకాపల్లికి కొత్త సమన్వయకర్తగా భరత్‌కుమార్‌ను నియమించాల్సి వచ్చినట్లు పలువురు చెబుతున్నారు.

ఉద్యోగాలు ఊడగొడతాం..!

తయారు చేసి ప్రభుత్వం పంపింది.

'నోటీసులు ఇచ్చిన నుంచీ లెక్కపెట్టుకోండి.. ఏడు రోజుల్లో టెర్మినేషన్ ఆర్డర్లు వస్తాయి. కొత్తవారిని ఈ స్థానాల్లో రాష్ట్ర వ్యాప్తంగా రిక్రూట్‌మెంట్ చేసుకుంటాం' అంటూ ఎస్‌పిడి వాయిస్ రికార్డును రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యాశాఖ కార్యాలయాలకు పంపడం చిరుద్యోగులను మరింత ఆగ్రహానికి గురిచేస్తోంది. విశాఖ నగరంలో గురువారం ఆందోళనలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులంతా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహంతో రగిలిపోతూ ఎలాగైనా విజయవాడ వెళ్లి తాడోపేడో తేల్చుకుంటామంటూ పెద్దపెట్టున నినదించారు. పోరాటాన్ని ఆపేది లేదంటూ ప్రకటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో పాదయాత్రలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ముఖ్యంగా కెజిబివి, సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బందిని రెగ్యులర్ చేసేందుకు ఇచ్చిన హామీని ఎలా మరచిపోయారంటూ గుర్తుచేశారు.

మార్కెట్‌లో కొత్త ఉద్యోగాలు : పొందిన వారు అదృష్టవంతులంట ?

కెజిబివి, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల్లో ఉద్యోగాలు పొందిన వారిలో 90 శాతం మంది సమ్మెలో ఉన్నారని, ఈ పోస్టులను గతంలో పొందని వారు అంటే వీరి తర్వాత మెరిట్ లిస్టులో ఉన్నవారిని ఎంపిక చేసేందుకు విద్యాశాఖ అధికారులు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ షోకాజ్ నోటీసులో ఎస్‌పిడి పేర్కొన్నారు. దీనిపై ఉద్యోగులు ఏ మాత్రమూ వెనక్కి తగ్గకుండా మేం విజయవాడలో తేల్చుకుంటాం అంటూ గట్టిగా బదులిస్తున్నారు.

ప్రభుత్వానికి ఇంత మొండితనం పనికి రాదు

ప్రభుత్వానికి ఇంత మొండితనం పనికిరాదు. ప్రజాస్వామ్యంలో ఏ నిబంధననూ పాటించకుండా రాష్ట్ర స్థాయి అధికారి ఎస్‌పిడి టెర్మినేషన్‌లకు పాల్పడతానంటూ బెదిరించడం తగని పని. సమస్యలను పరిష్కరించే చొరవను ఉన్నతాధికారులు చేయకుండా అసభ్యకరంగా, ఉద్యోగులను కించపరిచేలా వాయిస్ రికార్డులు పంపడం శోచనీయం.

కాంతారావు, ఎపిసమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేసన్ రాష్ట్ర అధ్యక్షులు

సాగర పరిక్రమతో మత్స్యకారులకు మేలు

కలిగిన 23 ద్విచక్ర వాహనాలు, 27 ఫిష్ ఆంధ్రా యూనిట్లు, 4 లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్ యూనిట్లు, 10 ఓపెన్ సీ కేజెస్ యూనిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేంద్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్, రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, కేంద్ర మత్స్య శాఖ జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్, శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, మత్స్య శాఖ కమిషనర్ కె.కన్నబాబు, రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పేర్ల విజయ్ చందర్, స్థానిక కార్పొరేటర్ చెన్న జానకిరామ్, తదితరులు పాల్గొన్నారు.

6న పన్ను చెల్లింపుదారుల హబ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖపట్నం ఆదాయ పన్ను శాఖ విభాగం ఆధ్వర్యంలో శనివారం పన్ను చెల్లింపుదారుల హబ్‌ను నిర్వహించనున్నట్టు ఆదాయ పన్ను శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ రాజీవ్ కుమార్ సింగ్ చెప్పారు. డాబాగార్డెన్స్‌లోని అయంకర్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ విశాఖపట్నంతో సహా దేశంలోని ఏడు నగరాల్లో సిబిడిటి ట్యాక్స్ పేయర్స్ హబ్‌ను నిర్వహిస్తోందని తెలిపారు. విశాఖ సాగర తీరంలోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ పక్కన ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు ట్యాక్స్ పేయర్స్ హబ్ జరుగుతుందన్నారు. దీన్ని డిజిట్ అర్చన చౌదరి శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారని చెప్పారు. ఆదాయ పన్ను శాఖ ఉన్నతాధికారులు ఎం.భూపాల్ రెడ్డి, మిథాలి మధుస్మిత, ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్ ఎకె.మహపాత్ర హాజరవుతారన్నారు. మీడియా సమావేశంలో అదనపు కమిషనర్ వానా శ్రీనివాస్‌రావు, డిప్యూటీ కమిషనర్ ఇజ్జడా మధుసూదనరావు, ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్స్ ఎంవిఎన్ఎస్.బావ నారాయణ, కె.లలిత్, ఎం.నాగరాజు పాల్గొన్నారు.

రెవియా బ్రాండ్‌లో గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీదారు, సరఫరాదారుగా పేరుపొందిన బ్రేక్స్ ఇండియా సరికొత్త బ్రాండ్ 'రెవియా' కింద గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల చేసినట్లు బ్రేక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుజిత్ నాయక్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 3 బిలియన్ల డాలర్ల టిఎస్ఎఫ్ సమూహంలో బ్రేక్స్ ఇండియా భాగమన్నారు. భద్రత, నాణ్యత కోసం ప్రపంచ ఆటోమోటివ్ ల్యాండ్‌స్కేప్‌లో ఇప్పుడు లూబ్రికెంట్స్ స్పేస్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దాని విస్తారమైన పంపిణీ నెట్‌వర్క్‌ను పెట్టుబడిగా పెడుతోందన్నారు.

ఉద్యమాలపై పోలీసు నిర్బంధం ఆపాలి

అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలో జరుగుతున్న కార్మిక, ప్రజా ఉద్యమాలపై పోలీసు నిర్బంధం ఆపాలని, అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్‌వాడీలు 24 రోజుల నుంచి, మున్సిపల్ కార్మికులు 10 రోజుల నుంచి, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 15 రోజుల నుంచి నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బుధవారం జరిగిన అంగన్‌వాడీల చలో కలెక్టరేట్ కార్యక్రమంలో పోలీసులు అత్యుత్సాహం చూపించి మహిళలపై ఇష్టం వచ్చినట్లు దాడులు చేయడం శోచనీయమన్నారు. మహిళల మీద మగ పోలీసులు విచక్షణ రహితంగా వ్యవహరించారన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి, గౌరవ సలహాదారు బృందావతిలకు బలమైన గాయాలయ్యాయని తెలిపారు. 'సమ్మె విరమించి, విధులలో చేరకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తాం' అని బెదిరిస్తూ నోటీసులు ఇవ్వడం ప్రభుత్వం మానుకోవాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు వై.తులసి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యుటీ ఇవ్వాలని కోరితే పోలీసులతో దాడులు చేయించడం సరికాదన్నారు. తమ పోరాట కార్యాచరణను వివరించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శులు జి.అప్పలరాజు, ఎం.సుబ్బారావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ నాయకురాలు పి.మణి, ఆర్.శోభారాణి పాల్గొన్నారు.

పిల్లల్లో అరుదైన వ్యాధులపై సమీక్ష

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పిల్లలు ఎదుర్కొంటున్న అరుదైన వ్యాధులపై గురువారం కెజిహెచ్ పిల్లల వైద్యులతో ఆసుపత్రి సమావేశ మందిరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మునుపు పిల్లల వార్డుల్లో పర్యటించి తల్లిదండ్రులతో మాట్లాడి వివిధ దీర్ఘకాలిక, అరుదైన వ్యాధులపై సమాచారం సేకరించారు. అప్పారావు, సీతారాంలు ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ పి.అశోక్ కుమార్, పిల్లల వార్డు అధిపతి డాక్టర్ ఎంఎస్.రాజు, డాక్టర్ చక్రవర్తి, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ కెవిఎస్ఎం.సంధ్యారాణి, డిసిఎస్ఆర్ఎంఒ డాక్టర్ లక్ష్మి తులసి తదితరులతో నిర్వహించిన సమీక్షలో బ్రెయిన్ ఫీవర్‌తో రెండేళ్లుగా మరణించిన పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంశ పారంపర్యంగా సంక్రమించే ఎన్ని వ్యాధులను గుర్తించగలిగారు, వాటి చికిత్సకు పేదపిల్లలొస్తే అధిక మొత్తం ఖర్చుతో కూడుకున్న ఇంజెక్షన్లు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోందా, ఇలా గత రెండేళ్లలో ఎంతమందికి సరఫరా చేశారు, ఆ పిల్లల ఆరోగ్య వృద్ధి పరిస్థితిపై అంచనాలు కలిగి ఉన్నారా, ఎంజైమ్స్ లోపంతో సంభవించే 16 రకాల గౌచర్స్, స్టోరేజీ డిసీజెస్‌తో సరైన సమయంలో వైద్యం అందక కిడ్నీ, కాలేయం, గుండె, మెదడు వంటి వ్యాధులతో మరణించిన పిల్లలు ఎంతమంది నమోదై ఉన్నారు అన్న విషయాలపై ఆరా తీశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మెన్ ఎంఆర్ఎల్.రాధ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరి, జిల్లా ప్రొబేషనరీ అధికారి.ఎం.శరత్ పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

షర్మిల కాంగ్రెస్‌లో చేరికపై హర్షం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్‌టిపి అధినేత్రి వైఎస్.షర్మిల చేరడం హర్షణీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జివిఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ తాడి మనోహర్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వలస వెళ్లిన నాయకులంతా తిరిగి పార్టీలో చేరాలని కోరారు.

మిద్దె తోటల నగరంగా విశాఖ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చి దిద్దుతామని అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం ఎపిడి లక్ష్మి అన్నారు. ఆదర్శనగర్‌లో జివిఎంసి అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం నిర్వహించిన మన కూరగాయల తోట కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ సంస్థ తెచ్చిన కూరగాయల మొక్కలు, విత్తనాలను పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు, రసాయన కలుపుతీత మందులు లేకుండా ప్రకృతి ఆధారిత పంటలను ఆహారంగా తీసుకోవడం ఆరోగ్యకరమన్నారు. కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జెవి.రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ ముందు ఆటో కార్మికులు విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని, ఉపాధిని కాపాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు ఆంధ్రప్రదేశ్ లో ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తామని ప్రతిపక్షం, పాలకపక్షం నాయకులు ప్రకటించడం సంతోషించదగ్గ విషయమే అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులు ప్రజా రవాణానే నమ్ముకుని జీవిస్తున్నారని, ఆ విషయాన్ని గుర్తించి ఆటో రంగాన్ని కాపాడాలని కోరారు. ఆటో కార్మికులకు ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు.

ఇదే డిమాండ్‌తో సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన నగరంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు, రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

కలెక్టరేట్ : మహిళా సాధికారతే కేంద్రం లక్ష్యమని మిజోరాం రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. డాబాగార్డెన్స్‌లో ఉన్న ప్రభుత్వ మహిళా కళాశాల నూతన విద్యార్థుల వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా ఆయన మహిళా కళాశాల వ్యవస్థాపకులు శృంగవరపు సూర్యారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జ్యోతిప్రజ్వలన తదనంతరం చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహానికి పూల మాల వేసి కళాశాల ఆవరణలో పూల మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శోభారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోని ఆమె కళాశాల అభివృద్ధిని తెలియజేశారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు గవర్నర్ పతకాలు, సర్టిఫికెట్స్ అందజేశారు.

MANDAL PARISHAD DEVELOPMENT OFFICE,
Madugula Mandal, Anakapalli District
SHORT TENDER NOTICE

RC.No.48/2023/SA Date: 04-01-2024

Sealed Tenders invited from Firms & Suppliers registered in Andhra Pradesh for supply of Sports Materials to Madugula Mandal. Sale of tender schedule from Dt: 04-Jan-2024 to Dt : 09-Jan-2024,12.00 PM on all office working hours.Interested bidders should submit a request letter on their firm letter head for issue of tender document along with application fees for Rs.500/- (Rupees Five hundred only) in the form of Demand Draft in favour of MPDO,MANDAL PRAJA PARISHAD, V.MADUGULA from any national bank. All terms and conditions mentioned in Tender Document.

Mandal parishad Dev.Officer
Mandal Praja Parishad,
V. Madugula Mandal, Anakapalli District.

పాస్‌పోర్టు మిస్సింగ్

జక్కుల దుర్గా యశ్వంత్ ప్రవీణ్ కుమార్ S/O (J. శ్రీనివాసరావు) అను నేను అక్కిరెడ్డిపాలెం నుండి పాత గాజువాక వెహికల్ మీద వెళ్తుండగా నా పాస్పోర్టు నెంబర్ :(U3260420) ఫైల్ నెంబర్: (VJ2062860587320) పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్ : J.D యశ్వంత్ ప్రవీణ్ కుమార్,
D/No. 1-4-35/3, వివేకానంద కాలనీ, పంచవతి లే అవుట్ వెనుక గోడ పక్కన రోడ్డు, అక్కిరెడ్డి పాలెం,

77995 88899

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.బాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం
-1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-01-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 3078.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIZAG AREA CELL NO- 80088 12798

నెలసరి విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నా.. ఏడాదిగా చీకటిలోనే!

- ఆవేదన చెందుతున్న ఒంటరి వృద్ధురాలు

బాధితురాలు రాములమ్మ

ప్రజాశక్తి- పద్మనాభం : విద్యుత్ కనెక్షన్ ఉండి, ప్రతినెలా ఠంచనుగా బిల్లు చెల్లిస్తున్నా తాను ఏడాదిగా చీకటిలోనే మగ్గుతున్నానని మండలంలోని పాండ్రంగి పంచాయతీ సామయ్యవలస గ్రామానికి చెందిన ఒంటరి వృద్ధురాలు బాడితమాను రాములమ్మ ఆవేదన వ్యక్తం చేస్తోంది. గ్రామంలో రైసు మిల్లు వెనుక పూరిపాకలో నివాసముంటున్న తన ఇంటికి విద్యుత్ మీటరు ఉన్నప్పటికీ కరెంట్ లేకపోవడంతో చీకటిలోనే మగ్గిపోతున్నానని వాపోయింది. తనకు వచ్చిన పింఛను డబ్బుతోనే ప్రతినెలా విద్యుత్ బిల్లు మాత్రం చెల్లిస్తానంటోంది. భర్త, కుమార్తె మృతి చెందడంతో తానొక్కదానినే ఒంటరిగా పూరిపాకలో జీవిస్తున్నానని అంటోంది. దీపం పెట్టుకోవడానికి కిరోసిన్ కూడా లేని పరిస్థితుల్లో చీకటిపడ్డాక టైర్లను వెలిగించి, ఆ వెలుగులో జీవనం సాగిస్తున్నానని, ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించాలని వేడుకుంటోంది.

6న సామాజిక సాధికార యాత్ర

ప్రజాశక్తి- సీతమ్మధార: ఈ నెల 6న ఉత్తర నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని వైసిపి సమన్వయకర్త కెకె.రాజు కోరారు.

గురువారం ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ కేడర్‌కు దిశానిర్దేశంచేశారు. సామాజికసాధికార యాత్రలో భాగంగా 6న ఆర్అండ్‌బి మారియట్ హోటల్ నుంచి మాధవధార, మురళీనగర్, ఎన్జీవోస్ కాలనీ, పోర్ట్ క్వార్టర్స్ మీదుగా పోర్ట్ హాస్పిటల్ దగ్గర ఇనార్బిట్ మాల్ రోడ్‌లో సభ ప్రాంగణం వరకు జరగనున్న బైక్ ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయరు కటుమూరి సతీష్, వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, రాష్ట్ర కార్యదర్శి శైలేష్, నీలి రవి ఎం,సునీల్, ముప్పల సంతోష్ పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - ఆరిలోవ : నైపుణ్య శిక్షణతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఆరిలోవ ఎస్ఐ సిహెచ్. సూర్యనారాయణ అన్నారు. గురువారం ఆరిలోవ పోలీస్ స్టేషన్ దరి ఉరివి విక్రమ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో టైలరింగ్ శిక్షణను సందర్శించి, యువిసిటి సంస్థ మహిళలకు ఉచితంగా అందజేస్తున్న టైలరింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐ సిహెచ్. నాయుడు, ఉరివి విక్రమ్ ట్రస్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ హరి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ జి.సావిత్రి, యువజన విభాగం అధ్యక్షులు బోను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఏయులో 'యువభేరి'

ఐదు రోజుల పాటు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్

ప్రజాశక్తి- విశాఖపట్నం: ఆంధ్రవిశ్వ విద్యాలయం వేదికగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ(ఏఐయు) పర్యవేక్షణలో 37వ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ (యూనిఫెస్ట్) శుక్రవారం ప్రారంభం కానుంది. యువ భేరి పేరిట ఈనెల 5 నుంచి 9వరకు ఏయులో నిర్వహించనున్న యూత్ ఫెస్టివల్‌లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరి నుంచి 20కిపైగా వర్సిటీలకు చెందిన 700 మంది విద్యార్థులు భాగమవుతున్నారు. సంగీతం, నృత్యం, లిటరరీ ఈవెంట్స్, ఫైన్‌ఆర్ట్స్ ,థియేటర్ ఇలా ఆరు విభాగాలలో 28 అంశాలలో పోటీలను నిర్వహిస్తారు. విద్యార్థులకు, వారితో వచ్చే మేనేజర్స్, ఇతర సభ్యులకు వర్సిటీలో వసతి, భోజన సదుపాయాలను కల్పిస్తున్నారు. పోటీలలో విజేతలను ఎంపిక చేయడానికి దేశం నలుమూలల నుంచి నిపుణులైన 19మంది న్యాయ నిర్ణేతలను ప్రత్యేకంగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఎంపికచేయనుంది. బీచ్‌రోడ్డులోని ఏయు కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభం కానున్న యూత్ ఫెస్టివల్‌కు సాంస్కృతిక ర్యాలీ మధ్యాహ్నం 3 గంటలకు ఏయు పరిపాలనా భవనం నుంచి ప్రారంభమవుతుంది. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో, సంగీత వాయిద్యాలతో పాల్గొంటారు. సాంస్కృతిక పోటీలకు బీచ్‌రోడ్డులోని ఏయు కన్వెన్షన్ సెంటర్, సాగరిక ఏసి ఆడిటోరియం, ఏయు స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ మూడు వేదికల్లో జరుగుతాయి. 9న ముగింపు రోజున విజేతలకు బహుమతులతోపాటు పాల్గొన్న ప్రతివిద్యార్థికి సర్టిఫికెట్, మెడల్ అందజేస్తారు.

స్మార్ట్‌సిటీ నిధులతో స్వర్ణభారతి స్టేడియం ఆధునికీకరణ

శంకుస్థాపన చేస్తున్న మేయర్ , కెకె.రాజు

ప్రజాశక్తి -సీతమ్మధార : స్మార్ట్‌సిటీ నిధులతో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం పునరాభివృద్ధి పనులకు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విశాఖ క్రీడలకు ఎంతో అనుకూలమైనదని జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నగరంలో తరచూగా జరుగుతున్న నేపథ్యంలో క్రీడల నిర్వహణకు అనుకూలమైన స్టేడియం, ఇండోర్ స్టేడియం అవసరాన్ని గుర్తించి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో స్టేడియంలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.16.90కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఆధునికీకరిస్తున్ననట్లు వెల్లడించారు. స్టేడియంలో లోపల, బయట ఎసిపి క్లాడింగ్ చిల్లులు కలిగిన మెటల్ క్లాడింగ్, స్ట్రక్చరల్ గ్లేజింగ్ వర్క్, మూడు లేయర్ల రూఫింగ్, బయట ఆటస్థలంలో ఇపిడిఎం ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్‌పై మ్యూరల్ ఆర్ట్స్, టెక్చర్ పెయింటింగ్, పార్కింగ్ స్థలంలో సిమెంట్ కాంక్రీట్ ఫ్లోరింగ్' స్టేడియం చుట్టూ తారురోడ్డు, రెండు షట్లర్ స్టెడింగ్ విండోలు, టైల్స్ ఫ్లోరింగ్, డాడాయింగ్, రెస్ట్ రూమ్ క్యూబికల్స్ మొదలైన పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఎలక్ట్రికల్ మరమ్మత్తులు, హెచ్‌వి ఎసి సిస్టం, సిసి టివి నెట్‌వర్క్, ప్లంబింగ్ వంటి ఆధునికీకరణ పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి, జివిఎంసి ఎస్ఇ వినయ్‌కుమార్, ఇఇ సుధాకర్, డిఇఇ ప్రశాంత్ పాల్గొన్నారు.

శతశాతం ఓటర్ల నమోదు లక్ష్యం

ప్రజాశక్తి -ములగాడ: అర్హులైన ప్రతిఒక్కరి పేరును ఓటర్ల జాబితాలో చేర్పించేలా చర్యలు చేపట్టడం ద్వారా శతశాతం ఓటర్ల నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్ అన్నారు. గురువారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువను యువత తెలుసుకొని, ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలన్నారు. ములగాడ తహశీల్దార్ వీరభద్రరావు మాట్లాడుతూ ఓటు విలువపై అవగాహనకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి, వై.అనసూయా దేవి, సచివాలయ ఎడ్మిన్ వసంత్ పాల్గొన్నారు.

వైసిపి మండల ఉపాధ్యక్షునిగా చెల్లూరి

చెల్లూరి నగేష్‌బాబు

ప్రజాశక్తి -భీమునిపట్నం :వైసిపి మండల ఉపాధ్యక్షునిగా మండలంలోని దాకమర్రి గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యులు చెల్లూరి నగేష్‌బాబు నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి, విస్తృతికి నిరంతరం కృషి చేసిన నగేష్ నియామకంపై పలువురు హర్షం వెలిబుచ్చారు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

సైన్స్ నమూనాలను తిలకిస్తున్న కార్పొరేటర్ లావణ్య

ప్రజాశక్తి -ములగాడ : విద్యార్థులు చదువుతోపాటు విజ్ఞాన, సాంకేతిక విషయాల్లోనూ బాగా రాణించాలని 58వ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య అన్నారు. జివిఎంసి 58వ వార్డు పిలకవానిపాలెం లక్కీ అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను గురువారం సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన 30 సైన్స్ నమూనాలను పరిశీలించారు. ఎలక్ట్రిసిటీ ఫ్రమ్ రెయిన్ వాటర్, రోడ్ సేఫ్టీ, స్టీమ్ జనరేటర్, న్యూక్లియర్ పవర్ ప్లాంట్ వంటి సైన్స్ నమూనాలను అద్భుతంగా తీర్చిదిద్దిన విద్యార్థులను అభినందించారు. కోరమండల్ ప్రతినిధులు ఎంపిక చేసిన ఐదు నమూనాలకు విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేశారు.

ఆనందపురం: అపారమైన యువత మేధస్సు, ఆలోచనలకు గురువులు మెరుగులు దిద్దితే నవ్య ఆవిష్కరణలు సాక్షాత్కరిస్తాయని కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.నారాయణరావు అన్నారు. గురువారం గిడిజాలలోని సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో పాలిఫెస్ట్ 2కె24ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీతకు ఈ ప్రాజెక్టులు దోహదపడతాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విద్యతో పాటు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్,కంప్యూటర్స్ విభాగాలకు చెందిన 180 వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.మహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ అమరేంద్ర కుమార్,విభాగాధిపతులు సత్యవతి, రాజేంద్ర, స్వరూప, అరుణ,సోమేశ్వరరావు, శ్రావణి పలువురు అధ్యాపకులు ఉన్నారు

అమర్‌కు తగిన గుణపాఠం

- జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజు

ప్రజాశక్తి -సీతమ్మధార : రాష్ట్రమంత్రిగా తాను ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గంలో వేరొక వ్యక్తిని తీసుకొచ్చి, తానే స్వయంగా పరిచయం చేసి, కన్నీళ్లు పెట్టకోవడం వంటి దౌర్భాగ్య పరిస్థితి ఇంకెవరికీ రాదని, స్వయంకృత్యం వల్లే ఇంతటి అవమానం పడ్డ మంత్రిగా గుడివాడ అమర్‌నాథ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో నిలిచిపోతారని చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు ఎద్దేవా చేశారు. గురువారం పౌరగ్రంథాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా, మంత్రిగా అనకాపల్లి ప్రజల్ని పట్టించుకోకుండా, అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, అందిన కాడికి దోచుకుంటూ, జగన్ మెప్పు, పదవి కాపాడుకోవడం కోసం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను పదేపదే విమర్శించడం ద్వారా పబ్బం గడుపుకున్న మంత్రి అమర్‌కు తగిన గుణపాఠం జరిగిందని సొంత సామాజిక వర్గం సైతం అసహ్యించుకుంటోందన్నారు. నమ్మి ఓటేసిన ప్రజలను అమర్ మోసం చేస్తే, అమర్‌ను జగన్ ముంచేశాడని, ఇదంతా మోసకారి, వెన్నుపోటుల బాగోతమని ఎద్దేవా చేశారు. అనకాపల్లి చేజారడంతో పెందుర్తి, చోడవరం, యలమంచిలి నుంచి పోటీకి అమర్ అర్రులు చాస్తున్నాడని, అయితే భారీ మెజార్టీతో భంగపాటుకు గురికాక తప్పదన్నారు. చేసుకున్నోడికి చేసుకున్నంత ఉదంతం అమర్‌కు అచ్చంగా సరిపోతుందన్నారు. కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఉన్నారు.

భూయాజమాన్య హక్కు చట్టం రద్దుకు

ప్రజలు ఉద్యమించాలి : ఐలు

నిరసన దీక్షల్లో పాల్గొన్న ఐలు న్యాయవాదులు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజ్యాంగ విరుద్ధమైన భూ యాజమాన్య హక్కు చట్టం రద్దుకు ప్రజలంతా ఉద్యమించాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) విశాఖపట్నం యూనిట్ పిలుపునిచ్చింది. విశాఖ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యాన నెల రోజులుగా విధులు బహిష్కరించడంతోపాటు 17రోజులుగా న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షా శిబిరంలో గురువారం 14 మంది ఐలు విశాఖ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలు గౌరవాధ్యక్షులు బివి.రామాంజనే యరావు మాట్లాడుతూ చట్టాలు చేసే ప్రభుత్వాలు వాటిని న్యాయస్థానాల పరిధిలోకి కాకుండా ప్రభుత్వ అధికారులు పరిధిలోకి తీసుకురావడం సరికాదన్నారు. ఎపి భూ యాజమాన్య హక్కుల చట్టం ప్రజల హక్కులను కాలరాసేలా ఉందని, చట్టాలపై ఏమాత్రం పరిజ్ఞానం లేని ప్రభుత్వ అధికారులు భూమి హక్కుల నిర్ధారణ వల్ల సామాన్య, చిన్న సన్నకారు రైతులు నష్టపోవడమే కాకుండా ఇబ్బందులు పడే పరిస్థితి తప్పదన్నారు. అలాగే 100 గజాలు, 60 గజాలు, 50 గజాలు, సెంటు భూముల పరిధిలో భవనాలను నిర్మించుకునే యజమానులు తమ స్థిరాస్తుల వివాదాల పరిష్కారానికి కేవలం హైకోర్టును ఆశ్రయించాలని చట్టంలో పేర్కొనడం, ప్రజలకు ఆస్తులకు భద్రత లేదని స్పష్టం చేస్తోందన్నారు. ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూహక్కు చట్టం వల్ల కలిగే ఇబ్బందులను వివరించారు జిల్లా అధ్యక్షులు అల్లు సురేష్ మాట్లాడుతూ భూయాజమాన్య హక్కు చట్టం రద్దుకు వివిధ రూపాల్లో నిరసనకు కార్యాచరణ రూపొందించి ముందుకు వెళతామన్నారు. ఉపాధ్యక్షులు బగాది తులసీదాస్ మాట్లాడుతూ భూ హక్కుల నిర్ధారణకు ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాలు అనేకం ఉన్నప్పటికీ, కొత్తగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే చట్టం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. దీక్షల్లో ఉత్తరాంధ్ర పార్టీ నాయకులు సీనియర్ న్యాయవాది కర్రె ఆదిబాబు, విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతపల్లి రాంబాబు, పైలా శ్రీనివాసరావు, ఐలు ఉపాధ్యక్షులు చెట్ల ఆనంద రెడ్డి, మార్కండేయులు, పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు సంఘీభావం తెలియజేశారు. ఈ నిరాహార దీక్షలో ఐలు కార్యకర్తలు కెవై మనీ, పూర్ణిమ, శాస్త్రి, శ్రీధర్, కొండజి, సంతోషి, ట్రెజరర్ అప్పల రెడ్డి, గణపతి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి- భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డులో రూ.1.28కోట్ల జివిఎంసి నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గురువారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, జెడ్‌సి బొడ్డేపల్లి రాము, ఎఇఇ సుమన్, వైసిపి నాయకులు వాసుపల్లి నల్లబాబు, ఎస్.అచ్చారావు పాల్గొన్నారు

సీతమ్మధార: జివిఎంసి 55వవార్డులో రూ.1.58కోట్లతో చేపట్టనున్న బిటి.రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం జాషువానగర్ వద్ద స్థానిక వార్డు కార్పొరేటర్ కెవిఎన్.శశికళ ఆధ్వర్యంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర ఛైర్మన్ కెకె.రాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, జివిఎంసి డిఇఇ భరణి, రత్నాకర్, గంగామహేష్, సిద్ధార్థ, ఎర్రంశెట్టి శ్రీను, వసంతల అప్పారావు, సొండి సురేష్, జామి దాస్, శివప్రసాద్, బద్రి మాధవ, ఎడ్ల శ్రీనివాస్, దివాకర్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, అనురాధ, పద్మాప్రియ, ఎస్ఎస్.రెడ్డి, అంబటి శైలేష్ పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి ఐదోవార్డులో పలు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ మొల్లి హేమలత గురువారం శంకుస్థాపన చేశారు. మారికవలస, రాజీవ్ గృహకల్ప, సాయిరాం కాలనీ, బొట్టవానిపాలెం శ్మశానవాటికలను రూ.1.50లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. 19.50 లక్షలతో చేపడుతున్న స్వతంత్రనగర్ కాలనీ నుంచి నగరంపాలెంబాక్స్ కల్వర్టు పనులను పర్యవేక్షించి సూచనలు చేశారు..కార్యక్రమంలో వంక నూకరాజు, ఒలేటి శ్రావణ్, మొకర రవికుమార్, విష్ణు, హరికృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, రాంబాబు, లక్ష్మి, ప్రమీలా దేవి, చంటి పాల్గొన్నారు.

ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో
సివిఐ పునరావాస కేంద్రం

సివిఐ ప్రారంభిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - ఆరిలోవ : నగరంలోని ఎల్‌వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో కార్టికల్, సెరిబ్రల్ దృష్టి లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం సివిఐ పునరావాస కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. విజన్ ఎయిడ్(యుఎస్ఎ), పాలకుర్తి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని పాలకుర్తి ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశాంత్ పాలకుర్తి, విజన్ ఎయిడ్ వ్యవస్థాపకులు రామకృష్ణరాజు, వేవతి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఇనిస్టిట్యూట్ ఫర్ విజన్ రిహేబిలిటేషన్ అధిపతి డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ సివిఐ లోపం ఉన్న పిల్లలకు కళ్లు కనిపించినా, దృష్టి లోపం ఉంటుందని, దృశ్య సమాచారాన్ని మెదడు గ్రహించే సామర్థ్యత బలహీన పడుతుందన్నారు. ఈ కేంద్రంలో క్లినికల్ పరీక్షలు, అనుకూలమైన దృష్టి అంచనాలు, విజన్ థెరపీ, దృష్టి నైపుణ్య శిక్షణ, పిల్లలకు, వారి కుటుంబాలకు అవసరమైన కౌన్సెలింగ్ ప్రక్రియలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రశాంత్ పాలకుర్తి, విజన్ ఎయిడ్ వ్యవస్థాపకులు రామకృష్ణరాజు మాట్లాడుతూ దృష్టి లోపం పిల్లలకు ఆదర్శప్రాయమైన వైద్య సేవలు అందిస్తున్న ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పిల్లల జీవితాల్లో వెలుగులకు చేదోడుగా ఉన్న విజన్ ఎయిడ్, పాలకుర్తి ఫౌండేషన్‌లకు జిఎంఆర్ క్యాంపస్ అధినేత డాక్టర్ భావిక్ పాంచల్ ధన్యవాదాలు తెలిపారు.

10వ రోజుకు 'మున్సిపల్' సమ్మె

◆ ప్రైవేటు వ్యక్తులతో చెత్త తరలింపును అడ్డుకున్న కార్మికులు

◆ పలువురి అరెస్ట్ .. మనస్తాపంతో కార్మికుడు ఆత్మహత్యాయత్నం

వన్‌టౌన్‌లో చెత్త తరలింపును అడ్డుకుంటున్న మున్సిపల్ కార్మికులు

మాధవధార : 50వ వార్డు వుడా కాలనీలో ప్రైవేటు కార్మికులతో చెత్తను తొలగించేందుకు జివిఎంసి సిబ్బంది యత్నించగా, అక్కడే సమ్మెలో ఉన్న పారిశుధ్య కార్మికులు అడ్డుకున్నారు దీంతో ఉద్రిక్తత నెలకొనగా, ఎయిర్‌పోర్టు జోన్ పోలీసులు చేరుకుని, పలువురు కార్మికులను అరెస్ట్ చేసి స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా పోటీ కార్మికులతో చెత్తను తొలగించే పనులను జివిఎంసి యంత్రాంగం మానుకోవాలని, తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కంచరపాలెం జోన్ సిఐటియు నాయకులు ఒమ్మి అప్పారావు, ఎస్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు

నర్సీపట్నం టౌన్: సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె 10వ రోజుకు చేరింది. గురువారం నర్సీపట్నంలో మానవహారం నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రైవేట్ కార్మికులను తీసుకు వస్తుందన్నారు. ఇటువంటి చర్యలను సిఐటియు ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు బొర్రా శ్రీనివాసరావు, కుసరాల రాజు, దేముడు, కుమార్ తదితర్లు పాల్గొన్నారు.

ఆరిలోవ : ప్రయివేటు వ్యక్తులతో చెత్తను తరలిస్తున్న ప్రయివేటు వాహనాన్ని అడ్డగించిన పారిశుధ్య కార్మికులను అరెస్టు చేసి ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి అరెస్టును ఖండిస్తూ సిఐటియు నాయకులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అరెస్టులను ఖండిస్తూ నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు పి.శంకరరావును, వి.నరేంద్రకుమార్‌లను ఆరిలోవ ఎస్ఐ సూర్యనారాయణ, పోలీసు సిబ్బంది దౌర్జన్యంగా ఈడ్చుకెళ్లి స్టేషన్‌లో నిర్బంధించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేసారు.

అనకాపల్లి : జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయం దగ్గర గడిచిన వారం రోజులుగా మునిసిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక దీక్షా శిబిరాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బోయిన భానుమూర్తి యాదవ్ మాట్లాడుతూ వారం రోజుల నుండి సమ్మె చేస్తున్న కార్మికుల డిమాండ్స్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలపు రెడ్డి కోటేశ్వరరావు, కత్తెర శ్రీధర్, సేనాపతి ఈశ్వర రావు, కెవి మాణిక్యం, బి.బాల మురళి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం వద్ద ప్రైవేట్ వాహనాలను చెత్త తరలించడానికి తీసుకొస్తుండగా కార్మికులు అడ్డుకున్నారు. సమాచారం అందడంతో వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని అరెస్టులు చేశారు. బోనా అనిత, పులమరశెట్టి పైడమ్మ, చిట్టి బోయిన రమణ, బేసబోయిన హేమలత, ఎల్లమ్మ సహ 25 మంది అరెస్టయిన వారిలో ఉన్నారు. వారిని వన్ టౌన్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం విడిచిపెట్టారు. కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద మున్సిపల్ వర్కర్లు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు.

మూడో రోజు నీటి సరఫరా బంద్

జివిఎంసి వాటర్ ఫిల్టరేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన కార్మికులు మూడో రోజు నీటి సరఫరాను బంద్ చేసి సమ్మెలో పాల్గొన్నారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఆనంద్ కుమార్, కార్యదర్శి డి.శేఖర్ పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకుని కార్మికుడు ఆత్మహత్యాయత్నం

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నాకు పరామర్శ

పిఎం పాలెం: మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరితో మనస్తాపానికి గురై యాజ్జల చిన్న అనే పారిశుధ్యకార్మికుడు కారుషెడ్ కూడలి వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యాయత్నాన్ని అక్కడే ఉన్న తోటి కార్మికులు అడ్డుకుని అపస్మారక స్థితికి చేరుకున్న చిన్నాను హుటాహుటిన సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైద్యసేవలు అందించారు. సమస్యల పరిష్కారానికి తాము సమ్మె చేస్తుంటే, జివిఎంసి జోనల్ కమిషనర్, ఎఎంహెచ్ఒ, ఇతర అధికారులు పోటీ కార్మికులను పెట్టి గురువారం పనికి పూనుకోవడం, వద్దని మొరపెట్టుకున్నా పట్టించుకోకకపోవడంతో మనస్తాపంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న చిన్నాను కార్మికులు, సంఘం నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా సిఐటియు జోన్ ఉపాధ్యక్షులు డి.అప్పలరాజు మాట్లాడుతూ కార్మికులెవరూ అధైర్యపడవద్దని, న్యాయం మనపక్షానే ఉన్నందున పోరాటంలో విజయం సాధిస్తామని ధైర్యాన్ని నింపారు. చిన్నాను పరామర్శించిన వారిలో జి కిరణ్, సిహెచ్ శేషుబాబు, ఎస్ రామప్పుడు, పి జాన్, బి రాంబాబు, పి చిన్న ఉన్నారు. జనసేన నేతలు బివి.కృష్ణయ్య, సంతోష్ నాయుడు, నాగోతి నరసింహనాయుడు, దేవర శివ కార్మికులను కలిసి ధైర్యం చెప్పారు.

అక్రమ అరెస్టులపై నిరసన

అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యాన నిరసన

మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎం.సుబ్బన్న, వై.రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులుగా అత్యధిక శాతం దళితులే పనిచేస్తున్నారని చెప్పారు. దళితుల సాధికారతే తమ లక్ష్యమని ప్రగల్భాలు పలికిన జగన్ ఎన్నికల్లో గెలిచిన అనంతరం వారిని విస్మరించారన్నారు.

సమ్మె హామీలన్నీ నెరవేర్చాలి

అదానీ గంగవరం పోర్టు కార్మికుల నిరసన

ఆందోళన చేస్తున్న అదానీ గంగవరం పోర్టు కార్మికులు

ప్రజాశక్తి -గాజువాక: అదానీ గంగవరం పోర్టు కార్మికులకు ఎమ్మెల్యే సమక్షంలో పోర్టు యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. గురువారం పెదగంట్యాడ గాంధీ జంక్షన్ వద్ద గంగవరం అదానీ పోర్ట్ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధానకార్యదర్శి తాతారావు, ఇటీవల ఆందోళన చేసిన సమయానికి సంబంధించి 44రోజుల వేతనాన్ని ఇస్తామని ఒప్పందం చేసిన యాజమాన్యం, మూడునెలలౌతున్నా అధికారులు, నేతలు చుట్టూ తిరుగుతున్నా రేపుమాపు అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. సిఐటియు స్టీల్ జోన్ ప్రధాన కార్యదర్శి కొవిరి అప్పలరాజు మాట్లాడుతూ నిరసన సమయంలో పోర్టు యాజమాన్యం, ఎమ్మెల్యే నాగిరెడ్డి ఇచ్చిన హామీల మేరకు కార్మికులకు రావాల్సిన వేతనబకాయిలను సంక్రాంతిలోపు చెల్లించాలని డిమాండ్ చేశారు.. పోర్టు యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారని అక్కసుతో ముగ్గురు కార్మికులకు రూ.పది వేల బోనస్‌తోపాటు 22 రోజుల వేతనాన్ని కూడా చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. గంగవరం పోర్టు కార్మికుల కుటుంబాలకు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం పొందేందుకు గుర్తింపు కార్డులు ఇస్తామన్న మాటను వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికుల ఆందోళనకు స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టర్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ సంఘీభావం తెలిపారు. నిరసనలో యూనియన్ కోశాధికారి వాసుపిల్లి ఎల్లయ్య కదిరి సత్యారావు, కదిరి సత్యానందం, సిఐటియు నాయకులు కణితి అప్పలరాజు, పాల వెంకయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- వేపగుంట : పురుషోత్తపురం సబ్‌స్టేషన్ పరిధిలోని ఎల్‌బి నగర్ 11కెవి ఫీడర్ పరిధిలో విద్యుత్ నిర్వహణ, మరమ్మతులు, విద్యుత్ లైన్లపై వేలాడుతున్న చెట్టు కొమ్మల నరికివేత వంటి కార్యక్రమాలను చేపట్టే క్రమంలో ఈ నెల 5న శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ మూడవ జోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పురుషోత్తపురం, గోకులధాం కాలనీ, టీచర్స్ కాలనీ, సేనాతివానిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

లబ్ధిదారునికి పింఛను అందజేస్తున్నబాణాల శ్రీనివాసరావు

ప్రజాశక్తి -సీతమ్మధార : జివిఎంసి 44వ వార్డులో కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పెంచిన పింఛన్ల మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సామాజిక పింఛను మొత్తాన్ని రూ.మూడు వేలకు పెంచిన ముఖ్యమంత్రి జగన్‌ను వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు శ్యామలాదేవి, గోపి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు మంగమారిపేటలో గురువారం సాయంత్రం పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందజేశారు. వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, జెడ్‌సి బొడ్డేపల్లి రాము, యుసిడి, ఎపిడి, వైసంతోష్‌కుమార్ పాల్గొన్నారు భీమిలి మండలం తాళ్లవలసలో మండల స్థాయి పింఛన్ల పంపిణీ చేశారు. ఎంపిడిఒ డాక్టర్ వి జానకి, ఎంపిపి దంతులూరి వెంకట శివసూర్య నారాయణరాజు, ఎంపిసి ఛైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు, సర్పంచ్ బోని జగ్గమ్మ, ఉప సర్పంచ్ బుద్ధరాజు సత్య నారాయణ రాజు,వైసిపి మండల అధ్యక్షులు గాడు శ్రీను పాల్గొన్నారు

డిఇఒ కార్యాలయం ముట్టడి

డిఇఒ కార్యాలయం ఆవరణలో ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి-అనకాపల్లి

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి 16 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడించారు. 16 రోజులుగా డిఇఒ కార్యాలయం బయట ఆందోళన చేస్తుండగా, సమ్మె విరమించకపోతే కేజీబీవీ ఉద్యోగులను టెర్మినేషన్ చేస్తూ నోటీసులు ఇస్తున్నట్లు రాష్ట్ర ఎస్‌పిడి నుంచి బెదిరింపులు రావడంతో, ఆ నోటీసులకు నిరసనగా ఈ ముట్టడి చేపట్టారు. డిఇఒ కార్యాలయం ఆవరణలోకి వెళ్లి ప్రభుత్వ వైఖరికి నిరసనగా పెద్దపెట్టిన నినాదాలు చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారానికై సత్వర చర్యలు తీసుకోకపోతే తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : సమ్మెలో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎపి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారానికి 16వ రోజుకు చేరాయి. ఈ క్రమంలో ఉద్యోగులంతా సమీపంలోని రోడ్డుపైకి వచ్చి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పి.పుండరీకాక్ష, కార్యదర్శి ఎల్.చైతన్య మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు

కెజిబివి యూనియన్ నుంచి దేవి బహిష్కరణ

సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉద్యమానికి ద్రోహం చేసి, అధికారులతో కుమ్మక్కై, కేజీబీవీ ఉద్యోగులకు బెదిరింపులకు కారణమైన కేజీబీవీ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకురాలుగా చెప్పుకుంటున్న ఎస్‌బిటిఎస్ దేవిని (దేవరాపల్లి తెలుగు సిఆర్‌టి) కేజీబీవీ ఉద్యోగుల యూనియన్ నుంచి బహిష్కరిస్తున్నట్లు అనకాపల్లి కేజీబీవీ ఉద్యోగులు తెలిపారు. అలాగే అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని 15 మందితో ఏకగ్రీవంగా డీఈవో కార్యాలయం వద్ద సమ్మె శిబిరం వద్ద ఎన్నుకున్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులుగా ఆర్.వరలక్ష్మి, (మునగపాక), కార్యదర్శిగా జి.పద్మావతి (చోడవరం), కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న టిడిపి నేత బత్తుల తాతయ్యబాబు

ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక వైసిపికి రాజీనామా

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు వైసీపీకి గుడ్ బై చెబుతున్నారని, ప్రజల నుంచి వస్తున్న వ్యతరేకతను దృష్టిలో ఉంచుకుని రాజీనామాలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డిని నమ్ముకుంటే తమ రాజకీయ భవిష్యత్తు అంధకారమేనని భావించి చాలా మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీ మారుతున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్ల వెనక్కి నెట్టబడిందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ప్రజలు తమకు ఓట్లు వేయరని జగన్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి మార్చుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఎంవీవీ సత్యనారాయణ, సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ డొంకిన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక వైఎస్ఆర్‌సిపికి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. వైసీపీలో చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కావడం లేదన్నారు. ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలకు భయపడి సొంత సీటులో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరని, మరో 50 మంది అభ్యర్థులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని పేర్కొన్నారు.

మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి -వడ్డాది : తాగునీటి కోసం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో ఖాళీ బిందెలతో గురువారం నిరసన తెలిపారు. వడ్డాదిలోని శిరిగిరిశెట్టి వీధిలో 3 నెలలుగా కుళాయిలు రావడం లేదని స్థానిక మహిళల ఆవేదన వ్యక్తం చేశారు. పలు మార్లు ఫిర్యాదు చేసినా పంచాయతీ అధికారులు సమస్యను పరిష్కరించలేదని, దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. పూడుకుపోయిన పైప్‌లైన్లను తప్పించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. ఇంటింటి కుళాయిలు ఇప్పట్లో వచ్చే పరిస్థితి లేనందున తమ వీధిలో పంచాయితీ కుళాయికు మరమ్మతులు చేపట్టాని కోరారు.

మరో మూడు నెలలు పూర్తి కాలం పని కల్పించండి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అభిజీత్ పరిశ్రమలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు యధావిధిగా పాత పద్ధతిలో పని కల్పించాలని జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి సుందరపు విజయ్ కుమార్ పరిశ్రమ యాజమాన్యాన్ని కోరారు. అభిజిత్ పరిశ్రమ ఆవరణలో పూర్తిగా పని కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్న కార్మికులకు గురువారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సంబంధిత యాజమాన్యంతో ఆయన మాట్లాడుతూ మరో మూడు నెలలపాటు పాత పద్ధతిలో పూర్తి కాలపు పనులు కల్పించాలని కోరారు. సంక్రాంతి పండుగ సమయంలో కార్మికులను పస్తులుంచటం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లాలం సంజు, బయల్పూడి రామదాసు, పైలా రామునాయుడు, మోటూరు శ్రీవేణి, పవన్ విజయ్, సరగడం నాగార్జున, పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానిక ఎఎంఎఎల్ కళాశాలలో గురువారం మాజీ మంత్రి, ఎఎంఎఎల్ కళాశాల పూర్వ విద్యార్థి కొణతాల రామకృష్ణ జన్మ దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. మేము సైతం సమాజం కోసం అనే సేవా సంస్థగా ఏర్పడిన పూర్వ విద్యార్థులు, రెడ్ క్రాస్ ఇండియా విశాఖపట్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీనిని అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ, కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు ప్రారంభించారు. సుమారు 122 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ రక్తం అనకాపల్లి ఎన్టీఆర్ గవర్నమెంట్ హాస్పిటల్‌కు, రెడ్ క్రాస్ ఇండియా సొసైటీకి అందజేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జయ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ మహేశ్వరరావు, పాల్గొన్నారు.

7న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈనెల 7న సిఐటియు కార్యాలయంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజారోగ్య వేదిక కన్వీనర్ మల్ల చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనకాపల్లి పరిసర ప్రాంత ప్రజానీకానికి గత ఏడు సంవత్సరాల నుంచి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు బిపి, షుగర్, పక్షవాతం, నరాల బలహీనత తదితర వ్యాధులకు సంబంధించి జనరిక్ మెడిసిన్స్ సరఫరా చేస్తున్నామని, ప్రతి రెండు నెలలకు ఒకసారి రెండవ ఆదివారం ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో ఈనెల 7న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు స్థానిక సిఐటియు ఆఫీసులో ఉచిత మెడికల్ క్యాంపు జరుగుతుందన్నారు. డాక్టర్ సాయి సందీప్ (ప్రముఖ న్యూరాలజిస్ట్) సహకారంతో జరిగే ఈ శిబిరంలో రిటైర్డ్ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ డి సాంబమూర్తి, డాక్టర్ మీనేంద్ర కుమార్ హాజరవుతారన్నారు. సుగర్ వ్యాధిగ్రస్తులు ముందు రోజు పరీక్షలు నిర్వహించుకుని ఆ రిపోర్టులు తీసుకొని రావాలని సూచించారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి -అనకాపల్లి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 27/2023 భూ యాజమాన్యపు హక్కు చట్టాన్ని దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయకపోయినా మన రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం దుర్మార్గమని సిపిఐ పార్టీ విమర్శించింది. ఈ మేరకు ఆ చట్టాన్ని నిరసిస్తూ స్థానిక నెహ్రూ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. చట్టం ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఈ చట్టం వల్ల చిన్న, సన్న కారు, పేద రైతులు తమ భూములు కోల్పోవలసి వస్తుందని విమర్శించారు. ఇప్పటికే పేదల భూములకు రెవిన్యూ వ్యవస్థ వల్ల రక్షణ లేకుండా పోయిందని, తిరిగి ఈ చట్టం ద్వారా రెవెన్యూ అధికారులకు పగ్గాలివ్వడం అంటే కాకులను కొట్టి గద్దలకు వేసే చందంగా ఉందన్నారు. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జోనల్ కార్యదర్శి వై ఎన్ భద్రం, నాయకులు పార్టీ నాయకులు తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, కోరుబిల్లి శంకర్రావు, సిపిఐ మండల కార్యదర్శి చెల్లూరి నాగరాజు, మత్తుర్తి సూరిబాబు, పాల్గొన్నారు.

వార్తావళి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానిక డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఇంద్రావతి చేతుల మీదుగా గురువారం వార్తావళి దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ సాయిబాబా, సిబ్బంది రామకృష్ణ, వార్తావళి చీఫ్ ఆఫ్ బ్యూరో అనకాపల్లి డిస్ట్రిక్ట్ నాగం వెంకట అప్పారావు (నానాజీ) పాల్గొన్నారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇంద్రావతి తదితరులు

లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అప్పగింత

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి మండలం సత్యనారాయణ పురంలో రూ.153.82 కోట్లతో నిర్మించిన 2,744 గృహాలలో 2296 గృహాలను లబ్ధిదారులకు కేవలం ఒక్క రూపాయికే ఇస్తూ గురువారం వాటి సామూహిక గృహ ప్రవేశాలు, ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ చేశారు. ఇందులో టీటీడీ మాజీ చైర్మన్, ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఏపీఐడబ్ల్యుఏ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, పార్లమెంట్ సభ్యులు భీసెట్టి వెంకటసత్యవతి, వైసిపి అనకాపల్లి నియోజక వర్గ సమన్వయకర్త మలసాల భరత్, పెందుర్తి శాసనసభ్యులు అదీప్‌రాజ్, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎస్‌వి.రమణ, ఎంపీపీ గొర్లి సూరిబాబు, కార్పొరేటర్లు మందపాటి సునీత, పీలా లక్ష్మీ సౌజన్య, వైసిపి నాయకులు మందపాటి జానకి రామరాజు, డాక్టర్ విష్ణుమూర్తి, పెద్దిశెట్టి గోవింద, కొణతాల మురళీకృష్ణ, జాజుల రమేష్, ఉగ్గిన అప్పారావు, టిడ్కో బోర్డ్ డైరెక్టర్స్ నాగేశ్వరమ్మ, ఖండాపు గోవిందరావు, సిఈ వెంకటేశ్వర్ రావు, ఎస్ఈ డి.నరసింహ మూర్తి, ఈఈ రామిరెడ్డి, డిఈ డి.సుధాకర్, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



గృహాలు అప్పగిస్తున్న మంత్రి అమర్‌నాథ్, వైవి.సుబ్బారెడ్డి తదితరులు

కేంద్రాలు తెరిచారు.. చిన్నారులను గాలికొదిలేశారు...

ప్రజాశక్తి-వడ్డాది

అంగన్వాడీలు సమ్మె నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు వాటి నిర్వహణ మాత్రం గాలికొదిలేశారు. పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడానికే అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న స్టాకులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పిన వారు ఆచరణలో ఎక్కడా పౌష్టికాహారం అందిస్తున్న దాఖలాల్లేవు. లోపూడి-2 అంగనవాడీ కేంద్రం మూడు రోజులుగా తీయడం లేదని స్థానికులు చెబుతున్నారు. అంగన్వాడి కేంద్రానికి చిన్నారులు వచ్చి బయట కూర్చుని తిరిగి వెళ్ళిపోతున్నారు. అంగన్వాడీలు ధర్నా చేస్తున్నా సరే పిల్లలకు, మీకు పౌష్టికాహారం అందిస్తామని సచివాలయ సిబ్బంది తల్లిదండ్రులకు నచ్చజెప్పడంతో పిల్లల్ని పంపిస్తున్నామని, కాని మా పిల్లలను గాలికొదిలేసి ఎవరి పనులు వారు చూసుకుంటున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇలా అయితే తమ పిల్లల బాధ్యత ఎవరు తీసుకుంటారని, తమకు పౌష్టికాహారం అందించకపోయినా పరవాలేదు కానీ పిల్లలను మాత్రం పంపించేది లేదని స్పష్టం చేస్తున్నారు.

అంగన్వాడీ కేంద్రం వద్ద చిన్నారులు

ఆడారి తులసీరావు వర్ధంతి

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ కీర్తిశేషులు ఆడారి తులసీరావు ప్రథమ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సబ్బవరం యూనిట్ పరిధిలో విశాఖ డెయిరీ డైరెక్టర్ శరగడం శంకర్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిసిసి మేనేజర్ ప్రభాకర్ మాట్లాడుతూ ఆడారి తులసీరావు విశాఖ డైరీ కి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాడి రైతులు, పాల సంస్థ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు సిబ్బంది తులసీరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సబ్బవరం యూనిట్ పరిధిలోని 106 గ్రామాలలో పాల సంఘ ఆవరణలో ఘనంగా తులసీరావు వర్ధంతి వేడుకలు నిర్వహించి, నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో సబ్బవరం బీసీసీ మేనేజర్ ప్రభాకర్ పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని 10 గ్రామాల్లో రూ.10.27 కోట్లతో జరిగిన 20 అభివృద్ధి పనులను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడు గురువారం ప్రారంభించారు. మండలంలోని కొరువాడ, కేజే పురం, సింగన్న దొరపాలెం గ్రామాల్లో సచివాలయ భవనాలు, కొరువాడలో రూ.25 లక్షలతో నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. లంకవానిపాలెం, పిండ్రంగి, కే.అగ్రహారం, సూరెడ్డిపాలెం, దాలివలస గ్రామాల్లో సిసి రోడ్లను ప్రారంభించారు. ఇప్పటివరకు మట్టి రోడ్డుగా ఉన్న పిండ్రంగి - కొత్తభూమి రోడ్డు , పిండ్రంగి - డి అగ్రహారం రోడ్డు, గవరపాలెం - కొరువాడ రోడ్డు, కేజే పురం నుండి రైవాడ కెనాల్ మార్గం వరకు నిర్మించిన తారు రోడ్లను ప్రారంభించారు. అనంతరం కె.కోటపాడులో వృద్ధాప్య పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జడ్పిటిసి ఈర్లె అనురాధ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- సబ్బవరం : రైతులు సంక్షేమం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అది రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడం ద్వారా దళారీ వ్యవస్థను అరికట్టడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర ఇస్తున్నట్లు చెప్పారు. స్థానిక వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు తమ పంటను నమోదు చేసుకోని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద, పిఎసిఎస్ చైర్మన్ కాపుశెట్టి శేషుబాబు, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రి బాబు, సీఈవో గొంప రమణ, ఏఈఓ బాలరాజు, పీపురుపల్లి సూర్యనారాయణ, దుర్గాప్రసాద్, బోకం కాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎ.కోడూరు ఎస్ఐగా రమేష్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని ఎ.కోడూరు పోలీసు స్టేషన్ ఎస్ఐగా రమేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన అనకాపల్లి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రామకృష్ణ ఎలమంచిలి స్టేషన్కు బదిలీ అయ్యారు. కాగా బాధ్యతలు చేపట్టిన రమేష్ మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షిస్తానన్నారు. గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తానని, ప్రజలు తనకు సహకరించాలని ఆయన కోరారు.

వైసిపి సంయుక్త కార్యదర్శిగా గంగు నాయుడు

ప్రజాశక్తి- మునగపాక : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల జాయింట్ సెక్రటరీగా దొడ్డి గంగునాయుడు (బుజ్జి) నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని అనకాపల్లి జిల్లా వైకాపా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ గురువారం తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం గ్రామంలో గురువారం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. సుమారు 900 కార్డులు వచ్చాయని, వీటిని, వైద్య సిబ్బంది ఆరుణ, ఆశ కార్యకర్త పద్మ , వాలంటీరు గోవిందా అందజేశారు

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక సి.ఐ.టి.యు భవనంలో విజువల్లి చాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొరుపురోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన అనకాపల్లి అడిషనల్ పిడి డ్వామా ఎం.రోజా రాణి మాట్లాడుతూ లోపం ఉన్నదని ఎవరు బాధపడవద్దని, ఆ వ్యక్తి తప్పనిసరిగా ఏదో ఒక విషయంలో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. మానసిక శక్తిని మించింది మరొకటి లేదని, అదే మానసిక ధైర్యంతో ఎంతోమంది విజువల్లి చాలెంజ్ పీపుల్ దేశంలోనూ, ప్రపంచంలోనూ ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇదే రోజు జనవరి 4వ తేదీన వైజాగ్ కు చెందిన సివిల్ కాంట్రాక్టర్ కేత.ఆనంద్ జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమానికి అన్నదానం ఏర్పాటు చేయడం చేసినట్లు చెప్పారు. విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.పోతురాజు సంస్థ ప్రగతిని నివేదించారు. సంస్థ కోశాధికారి కె.వి రమణ, 150 మంది అంధులు పాల్గొన్నారు.

రసూల్ డెక్కర్ పరిశ్రమలో కార్మికుడు మృతి

- చెయ్యిని కన్వేయర్ బెల్టు లాగేయడంతో ప్రమాదం
- మృతుని కుటుంబానికి కోటి పరిహారం చెల్లించాలి : సిఐటియు

మనీష్ మృతదేహం

ప్రజాశక్తి అచ్యుతాపురం, రాంబిల్లి

రసూల్ డెక్కర్ పరిశ్రమలో గురువారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో జరిగిన ప్రమాదంలో మధ్యప్రదేశ్ ప్రాంతానికి చెందిన మనీష్ (30) కార్మికుడు మృతి చెందాడు. పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఇంజనీర్ మనీష్ చెయ్యిని కన్వేయర్ బెల్ట్ లాగివేయడంతో రోలర్ కింద చేయి నలిగి తీవ్రంగా పడ్డాడు. పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడు.

కోటి రూపాయలు పరిహారం చెల్లించాలి : సిఐటియు

ప్రమాద సంఘటన తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము సంఘటనా స్థలానికి చేరుకున్నారు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుని కుటుంబ పోషణకు కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు లోపాపూయిష్టంగా ఉన్నాయన్నారు. కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

అనకాపల్లి : రసూల్ పరిశ్రమలో గురువారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మధ్యప్రదేశ్కు చెందిన మనీష్ కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు చేసి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

రైతు దీక్షలకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి మద్దతు

ప్రజాశక్తి -పరవాడ

చెరువుల్లోకి వ్యర్థ రసాయనాలను అక్రమంగా విడిచి పెడుతున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ పెద్ద చెరువు వద్ద రైతుల నిర్వహిస్తున్న దీక్షలు 26వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని గురువారం గనిశెట్టి సత్యనారాయణ సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం విడిచిపెడుతున్న వ్యర్థ రసాయనాల వల్ల చెరువుల్లో మత్స్య సంపద నాశనం అవుతుందని, పంటలు పండటం లేదని, పాడిపశువులు చాలి నిలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రాంకీ యాజమాన్యానికి మరో 50 ఎకరాలు ల్యాండ్ ఫిల్ నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. ల్యాండ్ ఫిల్ విస్తరించడం వలన ఫార్మా ఘన వ్యర్థాలు నిల్వచేసి ఉంచడం వలన తాడి గ్రామం భూగర్భ జలాలు నాశనమయ్యాయని, మండలంలో అనేక గ్రామాల్లో మంచినీరు కొనుక్కొని తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడి, తానాం, పరవాడ, లంకెలపాలెం, ఇంకా మండలంలో అనేక గ్రామాలు కాలుష్యం కారణంగా క్యాన్సర్, ఊపిరితిత్తులు, కిడ్నీ, చర్మ, శ్వాసకోశ సంబంధ జబ్బులతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాంకీ యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకపోతే రాంకీ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పైలా అప్పారావు, శ్రీను, నాయుడు, ఎస్ఎస్ నాయుడు పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలేకు ఐద్వా, సిఐటియు నివాళి

ప్రజాశక్తి -కశింకోట : ప్రముఖ సంఘ సంస్కర్త, దేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), సిఐటియు అనుబంధ ఆశా వర్కర్ల ఆమె చిత్ర పటానికి గురువారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి మొట్టమొదటిసారిగా మహిళల కోసం పాఠశాల ఏర్పాటు చేసి నిర్వహించారని తెలిపారు. ఆనాటి మూఢాచారాలకు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడినట్లు చెప్పారు. తన భర్త చితికి తానే స్వయంగా తలకొరివి పెట్టి దహన సంస్కారాలు చేసి కట్టుబాట్లును ఎదిరించిన ధైర్యశాలి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ముందుగా ఇటీవల చనిపోయిన ఆశా కార్యకర్త అమ్మాజీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ తిరుపతిరావు, ఎంపిహెచ్ఓలు సత్యనారాయణ, పరమానందరావు, హెచ్ఎస్.రామ్మూర్తి, ఐద్వా జిల్లా నాయకురాలు డి.డి.వరలక్ష్మి, ఆశా యూనియన్ నాయకులు కె.శాంతి, భార్గవి, కె.లక్ష్మి, శ్రీదేవి, పార్వతి, సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాల శిబిరంపై దాడి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని వడ్డాది గ్రామ శివారు ప్రాంతాల్లో కోడిపందాలు ఆడుతున్న శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు బుచ్చయ్యపేట ఎస్సై ఈశ్వరరావు తెలిపారు. బుధవారం సాయంత్రం తమకు అందిన సమాచారం మేరకు దాడి చేసి నలుగురు వ్యక్తులు అదుపులో తీసుకొని వారి నుండి ఈ 4180 రూపాయలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

లంకెలపాలెంలో బాబు ష్యూరిటీ రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - పరవాడ

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ రిజిస్ట్రేషన్ కార్యక్రమం లంకెలపాలెం పరిధి బీసీ కాలనీలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే భవిష్యత్తు గ్యారంటీలో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ డి అర్జున్, స్థానిక పెద్దలు కండి పిల్లి పెంటబాబు, చిట్టి బోయిన అప్పారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

పింఛన్ల పంపిణీ

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

ప్రభుత్వం నూతనంగా పెంచిన పింఛన్ల నగదు గురువారం స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ బుచ్చయ్యపేటలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు పింఛను రూ.3000కు పెంచారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు జోగా కొండబాబు, బుచ్చయ్యపేట పిఎసిఎస్ అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుంకర సత్యనారాయణ, ఎంపీడీవో సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : రూ.3 వేలకు పెన్షన్ను పెంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి మాట నిలబెట్టుకున్నారని శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీకరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర జరిగిన పెన్షన్ల పెంపు, నూతన పెన్షన్ల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గాని కాసు, ఎంపీడీవో ఎస్డి శ్యామసుందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వైస్ ఎంపీపీలు బుద్ద గంగరాజు, బైన కుమారి ఈశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం పెంచిన రూ.3000 పింఛను నగదును ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. కొత్తగా మంజూరైన పింఛలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు కోన బుజ్జి, జెడ్పిటిసి లాలం రాంబాబు, కె విమలానాయుడు, మాజీ మండలాధ్యక్షుడు చేకూరి శ్రీనివాసరాజు, వడిశిల శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు కుమార్, పి వాసు రాజు, సర్పంచులు ఎంపిటీసీ పాల్గొన్నారు.

గొలుగొండ : పాదయాత్ర ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్కే దక్కుతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కొనియాడారు. గొలుగొండలో గురువారం వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి మణికుమారి, జిల్లా ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపిపిలు సుర్ల ఆదినారాయణ, జక్కు నాగమణి, ఎంపిడిఓ డేవిడ్రాజు పాల్గొన్నారు.

పింఛను పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

కోటవురట్ల : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం అధికారులు పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల వైసీపీ అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు, రాజాం ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త జోగులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పలనాయుడు, జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, దత్తుడు రాజు, మీసం రామకృష్ణ, గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

జోగులుకు గ్రూపుల సెగ

ప్రజాశక్తి- కోటవురట్ల:పాయకరావుపేట నియోజక వర్గం సమన్వయకర్త కంబాల జోగులు గురువారం మండలంలో కీలక నాయకులైన తంగేడు నాయకులను కలిసేందుకు రావడంతో ఆయనకు గ్రూపు రాజకీయాలు స్వాగతం పలికాయి. మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, మండల వైస్ ఎంపిపి దత్తుడురాజు మధ్య గ్రూప్‌ల రాజకీయాలు ఉన్నాయి. గురువారం గ్రామానికి చేరుకున్న ఆయన ముందు వరసలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు ఇల్లు ఉండగా తొలుత దత్తుడు రాజు ఇంటికి తీసుకు వెళ్లేందుకు మార్గ మధ్యలో సమన్వయకర్త కారును ఆపి ఆ వర్గం శిబిరానికి తీసుకువెళ్లారు. దీంతో సూర్యనారాయణరాజు వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గమనించిన నక్కపల్లి నాయకులు వీసం రామకృష్ణ సమన్వయకర్తను కలిసి డివి సూర్యనారాయణ రాజు శిబిరానికి తీసుకువచ్చారు దీంతో శ్రేణులు ఒక్కసారిగా ఇక్కడికి రానవసరం లేదంటూ విరుచుకుపడ్డారు. దీంతో, సమన్వయకర్త జోగులు ఒకింత అసహనం వ్యక్తం చేశారు.అంతా సమన్వయం పాటించి వర్గాలను పక్కనపెట్టి కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో పలువురు నాయకులను కలిసి సహకరించాలని కోరారు.

జోగులుతో మాట్లాడుతున్న సూర్యనారాయణరాజు

కైలాస పట్టణంలో జిల్లా పరిషత్ సభ్యురాలు ఉమాదేవి స్వగృహానికి వెళ్లారు. మండలంలో రాజకీయాలను అడిగి తెలుసుకున్నారు. వర్గాలను పక్కనపెట్టి సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న రామలక్ష్మి

పక్కాగా పోలింగ్ కేంద్రాలు ఉండాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:పోలింగ్ కేంద్రాలు పక్కాగా ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించి నివేదిక అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఉండేలా చూడాలని సూచించారు.సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలను గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబేద్కర్ పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న నరసింహులు

730 పశువులకు టీకాలు

ప్రజాశక్తి -మాడుగుల: మండలంలోని ఎం.కోటపాడు గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడేరు ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద 2025 సంవత్సరం వరకూ ఈ వ్యాధి ని భారతదేశంలో నియంత్రించి 2030 నాటికి గాలి కుంటు వ్యాధి లేని దేశంగా చూడటం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. టీకాలు వేయించుకుంటే పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా ఉంటుందని సూచించారు. ఇప్పటివరకు మండలంలో 730 పశువులకు ఈ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.జె.పురం పశు వైద్యాధికారి మణి లక్ష్మణ్, ఏ.ఎం.కోటపాడు పశు సంవర్ధక సహాయకుడు గోవింద్ పాల్గొన్నారు.

నాలుగున్నర ఏళ్లలో..

రూ.1800 కోట్ల నిధులు మంజూరు

ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

ప్రజాశక్తి -కొత్తకోట:చోడవరం నియోజక వర్గం అభివృద్ధికి నాలుగున్నర ఏళ్ళు లో సుమారు రూ.1800 కోట్లు పైనే నిధులు మంజూరు చేయించామని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ స్పష్టం చేశారు. ఇందులో సుమారు రూ.900 కోట్లు పైగా సంక్షేమం, మరో 900 కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశామని తెలిపారు. రావికమతం మండలం కొత్తకోటలో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెంకన్నపాలెం నుంచి రోలుగుంట మండలం వెలంకాయలపాలెం వరకు బిఎన్ రోడ్డు అభివృద్ధికి రూ.110 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. నాడు నేడు పథకంలో పాఠశాల భవనాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు అభివృద్ధి చేశానని చెప్పారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇంటింటికి కుళాయిలకు రూ.158 కోట్లు విడుదల చేయించానని తెలిపారు. రాష్ట్రంలో చోడవరం నియోజక వర్గానికి జలజీవన్ మిషన్ అత్యధికంగా నిధుల

మాట్లాడుతున్న ధర్మశ్రీ

మంజూరయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ సొంత భవనానికి 35కోట్లు నిధులు మంజూరు చేయించి జన్నవరంలో భవనాలు నిర్మిస్తున్నామన్నారు. 170 కోట్లు నష్టాలతో తెలుగుదేశం ప్రభుత్వం అప్పగించిన చోడవరం షుగర్ ఫ్యాక్టరీని 80 కోట్లు ప్రభుత్వం గ్రాంట్ గాను, పేరుకుపోయిన నిల్వలను ప్రభుత్వ సంస్థలకు విక్రయించడంతో మరొక 50 కోట్లు రాబట్టడం ద్వారా ప్రస్తుతం షుగర్ ఫ్యాక్టరీ నష్టాలు 40 కోట్లకు తగ్గించామని పేర్కొన్నారు. చోడవరంలో డిగ్రీ కాలేజీ పోస్ట్ గ్రాడ్యుయేషన్, పాలిటెక్నిక్ కాలేజీలు మంజూరు చేయించి చోడవరం విద్య హబ్ గా తయారు చేశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి, రావికమతం మండల వైసిపి యువజన శాఖ అధ్యక్షులు శీలం కళ్యాణ్ కుమార్, వైసిపి నాయకులు మూడెడ్ల శంకరరావు, వార్డు కన్వీనర్ బీమరాతి వెంకట్ పలువురు పాల్గొన్నారు.

సిసి రోడ్లు, డ్రైయినేజీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీలోని 2, 4 వార్డుల్లోని రూ.30లక్షల వ్యయంతో సిసి రోడ్ల, డ్రైన్ల నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ పనులను త్వరగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, కమిషనర్ రవిబాబు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బహుమతి ఇస్తున్న ఎంఇఒ

బ్రెయిలీ దినోత్సవం

ప్రజాశక్తి-మాకవరపాలెం:మాకవరపాలెం మండలం భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ పిఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ బ్రెయిలీ లిపి విశిష్టతను వివరించారు. అంధు లందరూ చదువుకోడానికి వీలుగా బ్రెయిలీ లిపిని సృష్టించిన సృష్టికర్త అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థుల టీచర్ మంగ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధుల ప్రత్యేక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, సోషల్ మీడియా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఏ విధంగా సోషల్ మీడియా కార్యక్రమాలు ఉండాలో దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి శ్రీ చందు, నర్సీపట్నం నియోజకవర్గం పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి బైలపూడి నాని, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో గురువారం రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాజాం ఎమ్మెల్యే, వైసిపి పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు ప్రారంభించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సరోజినీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి అప్పలనాయుడు, జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న జోగులు, జెడ్‌పిటిసి

నిరసన చేపడుతున్న నేతలు

పాసు పుస్తకాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:జగనన్న భూ రక్షణ పాసు పుస్తకాలు రద్దు చేయాలని సిపిఐ, రైతు సంఘం జిల్లా నాయకులు జి.గురుబాబు, మేకా సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాణ్యమైన సాంకేతిక పరికరాలతో భూ సమగ్ర రీసర్వే చేయాలన్నారు. జగనన్న పాసు పుస్తకాలకు బ్యాంకుల్లో చెల్లుబాటు కావట్లేదని తెలిపారు. ఇప్పటికైనా సిఎం స్పందించి రీ సర్వేను సక్రమంగా జరిపి పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎల్.రమణ, లక్ష్మి, కొండలరావు పాల్గొన్నారు.

కుర్చీలు బహుకరిస్తున్న సర్పంచ్

కుర్చీల వితరణ

ప్రజాశక్తి-మాకవరపాలెం: మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు 100 కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా గురువారం యువ నాయకులు చింతకాయల రాజేష్ చేతుల మీదుగా వీటిని అందించారు. అనంతరం రామునాయుడు మాట్లాడుతూ 50వేల ఖర్చుతో 100 కుర్చీలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.నాయుడు, నాయకులు ప్రభాకర్‌రాజు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఓటు హక్కు పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి సూచించారు. మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో గురువారం గ్రామస్తులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు ఆవశ్యకతపై వివరించారు. బాధ్యతగల నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబేద్కర్, డిటి నీరజ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు .

యస్.రాయవరం:ఎలక్షన్ కమిషన్, జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు 80 సంవత్సరములు పైబడిన, అంగ వైకల్యం కలిగిన ఓటర్లకు అవగాహనా శిబిరం నిర్వహించినట్లు ఉప తహసిల్దార్ వై.శ్యాం కుమార్

ఎస్.రాయవరంలో మాట్లాడుతున్న ఉప తహశీల్దార్

తెలిపారు. మండలంలో పెదగుమ్ములూరు గ్రామంలో గురువారం ఉప తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.

ఓటర్ నమోదుపై అవగాహనకు బైక్ ర్యాలీ

అచ్యుతాపురం : ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహనకు అచ్చుతాపురంలో గురువారం రిటర్నింగ్ అధికారి మనోరమ, తాసిల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేశారు. మండల తాసిల్దార్ కార్యాలయం నుంచి అచ్యుతాపురం జంక్షన్, స్టేట్ బ్యాంక్ రహదారిలో ర్యాలీ కొనసాగింది. 2024 సంవత్సరం నాటికి 18 సంవత్సరాలు నిండినట్లయితే ఓటర్‌గా నమోదు చేసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు విఆర్వోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు
ప్రసన్న గృహ నిర్బంధం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:విజయవాడలో ఈనెల 5న జరిగే దర్నా నేపథ్యంలో ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్నను పోలీసులు గిహ నిర్భంధం చేశారు. ఈ నిర్బంద చర్యలను సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు ఖండించారు. కార్మికులకు వేతనాలు పెంచి, బకాయి బిల్లులు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, ప్రభుత్వం గ్యాస్ ను అందించాలని డిమాండ్ చేశారు.స్కూల్ విలీనం పేరుతో తొలగించిన కార్మికులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించి, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.

టిడిపి నేతలకు బత్తుల పరామర్శ

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : బుచ్చయ్య పేట గ్రామ శివారు నేత వానిపాలెం టిడిపి సీనియర్ నాయకులు వియ్యపు శ్రీనివాసరావు, చిట్టయ్యపాలెం మాజీ సర్పంచ్ దాసరి సత్యనారాయణ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, వారిని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు గురువారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఎంవివి సత్యనారాయణ, బుచ్చయ్యపేట మాజీ సర్పంచ్ డొంకిన అప్పలనాయుడు, బర్నికాన నాయుడు, సేనపతి మణికంఠ, వియ్యపు రామారావు పాల్గొన్నారు.

నిధులు, విధులు కోసమే టిడిపికి మద్దతు

ప్రజాశక్తి-కె.కోటపాడు : టీడీపీ అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు నిధులు, విధులతోపాటు తగిన గౌరవం కల్పిస్తామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు హామీ ఇచ్చినందుకే ఆ పార్టీకు మద్దతు ఇస్తున్నట్లు జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు దాడి ఎరుకునాయుడు తెలిపారు. మంగళగిరిలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో జరిగిన వర్క్‌షాప్‌లో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినట్లు చెప్పారు. ప్రతిఏటా రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు స్థానిక సంస్థలు కేటాయిస్తామన్నారని పేర్కొన్నారు. గౌరవవేతనం కూడా పెంచుతామని బాబు హామీ ఇచ్చారన్నారు.

తిరువీధుల్లో ఊరేగిస్తున్న అర్చకులు

ఘనంగా వెంకన్న ఊరేగింపు

ప్రజాశక్తి -నక్కపల్లి: ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం రాజాధిరాజ వాహనంపై తిరువీధి సేవను అర్చక బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెంకన్న ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనం, గోదాదేవి అమ్మవారిని పల్లకీలోను అధిష్టింప చేసి తిరువీధి సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసనలు

భిక్షాటన, మెడకు ఉరితాళ్లు, శవాసనంతో ఆందోళనలు

దేవరాపల్లిలో ఉరితాళ్లతో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి - విలేకర్ల బృందం

సమస్యలనను పరిష్కరించాలని అంగన్‌వాడీలు వినూత్న రీతిలో నిరసనలు చేపట్టారు. అనకాపల్లి, విశాఖ జిల్లాలో పలు చోట్ల భిక్షాటన, శవాసనం, ఉరితాళ్లు వేసుకుంటూ గురువారం నిరసనలు చేపట్టారు.

విశాఖ కలెక్టరేట్ : సమ్మెలో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు శవాసనం వేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు వై.తులసి మాట్లాడుతూ 24 రోజులుగా సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. తమ పట్ల ప్రభుత్వం 'ప్రాణంలేని శవంలా వ్యవహరిస్తుంది' అని తెలియజేస్తూ శవాసనం వేశామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షురాలు పి.మణి, యూనియన్ నాయకులు ఆర్.శోభారాణి, ఎం.వెంకటలక్ష్మి, ఆర్.నాగేశ్వరి, రామలక్ష్మి, పూజిత, పార్వతి, నరసయ్యమ్మ, పాపవేణి, రాధారాణి, శ్యామల, ఎ.సత్య, బి.ఈశ్వరమ్మ, ఆర్.ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఆనందపురం : సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు 24వ రోజున ఆనందపురం జంక్షన్ నుండి ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీల అక్రమ అరెస్టును నిరసిస్తూ కూడలిలో మానవహారం ధర్నా చేపట్టారు. సిపిఎం జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అంగనవాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలతతో పరిష్కరించాలని, లేకుంటే ఉద్యమం మరింత ఉధృతమౌతుందని హెచ్చరించారు. అంగన్వాడీల యూనియన్ ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు కె వెంకటలక్ష్మి, కె పద్మావతి పాల్గొన్నారు

ములగాడ : అంగన్‌వాడీ, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు, సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె, పోరాటాలకు మద్దతుగా సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మల్కాపురం బస్సుస్టాఫ్ వద్ద ఆందోళన చేపట్టారు. అంగన్వాడీ కార్మికులకు మద్దతు ప్రకటించారు. .ఈసందర్భంగా సిఐటియు మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్ లక్ష్మణమూర్తి మాట్లాడుతు 24 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీల సమ్మె విచ్ఛిన్నానికి చేపట్టే చర్యలు మాని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. నిరసనలో జోన్ అధక్షుడు కె.పెంటారావు జోన్ నాయకులు పి.పైడిరాజు హెచ్‌పిసియల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు నరేష్. రాజేష్ , వాసు,రాజు, గణేష్, నీలయ్య ప్రేమ్, దాసు కిషోర్ పాల్గొన్నారు.

ఆనందపురంలో మానవహారం

అస్వస్థతకు గురౌతున్న అంగన్వాడీలు

పెందుర్తి: సమస్యల పరిష్కారానికి 24రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు, తమ పట్ల ప్రభుత్వ నిరంకుశంగా వ్యవహరించాన్ని తట్టుకోలేక ఒత్తిడితో సమ్మె శిబిరంలోనే సొమ్మసిల్లిపడిపోతున్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో తులసి, వెంకటలక్ష్మి అనే ఇద్దరు అంగన్వాడీలు అస్వస్థతకు గురికాగా, తోటి అంగన్వాడీలు సపర్యలు చేసి ,వారిని సేదదీర్చారు. శుక్రవారం నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో కొత్త వ్యక్తులతో పనిచేయిస్తారన్న ప్రచారంతో అంగన్వాడీలుఎ ఆవేదనకు గురౌతూ, ఇలా అనారోగ్యం పాలౌతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగిరాకుండా అంగన్వాడీల శవాలను చూడాల్సి వస్తుందని సిఎం జగన్‌ను యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బృందావతి హెచ్చరించారు.

గొలుగొండలో..

దేవరాపల్లి: మండల కేంద్రంలో దీక్షా శిబిరం వద్ద మెడకు ఉరితాళ్ల వేసుకొని నిరసన తెలిపారు. వీరి ఆందోళన శిబిరాన్ని మధ్యాహ్న భోజన సమయంలో ఆశా కార్యకర్తలు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యాక్రమంలో జి వరలక్ష్మి, అమ్మాజీ, సన్యాసమ్మ, కోమలి, జయ పాల్గొన్నారు.

రాంబిల్లి : ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 24వ రోజుకు చేరింది. కార్యక్రమంలో బద్ది మంగ, సుజాత, లక్ష్మి, నూక రత్నం, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పరవాడ : అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన బెదిరింపు నోటీసులను పరవాడ తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం అంగన్వాడీలు దహనం చేసి, నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు రామలక్ష్మి, వెంకటి, పార్వతి, శంకరమ్మ, ఈశ్వరమ్మ, సిహెచ్ దేవి, తదితరులు పాల్గొన్నారు

చోడవరం : అంగన్వాడీలు రిలే దీక్షలు గురువారం కొనసాగాయి. దీక్ష శిబిరంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు టి సూర్యకాంతం, కాంతం, సిపిఎం నాయకులు ఎస్వీ నాయుడు పాల్గొన్నారు.

మునగపాక : మునగపాకలో అంగన్వాడీలు చేపట్టిన నిరసన గురువారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలనే నినాదాలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ, అంగన్వాడీలు రామలక్ష్మి, జయలక్ష్మి, హేమలత, సరస్వతి, అంజలి, ఉమా, గంగాభవాని, లక్ష్మి, సత్యవతి పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంగన్వాడీలకు కనీస వేతనాన్ని 26 వేల రూపాయలకు పెంచాలని కోరుతూ బుచ్చయ్యపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం అంగన్వాడీల ఆందోళన కొనసాగించారు. కార్యక్రమంలో ఆది వరలక్ష్మి, ఎలిశెట్టి అమ్మాజీ, చిలకమ్మ, వెంకటలక్ష్మి, జగదాంబ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : అంగన్వాడీ కార్యకర్తలు న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి సుందరపు విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్యుతాపురం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బైలపూడి శ్రీరామదాసు, లాలం చందు, పైల రామునాయుడు, మోటూరు శ్రీవేణి, రేఖ అప్పలరాజు, పవన్ విజయ్, సరగడం నాగార్జున, రుత్తల శ్రీను పాల్గొన్నారు.

నక్కపల్లి: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ చేపట్టిన సమ్మె 24వ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన

విశాఖలో శవాసనం వేసిన అంగన్‌వాడీలు

రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద అంగన్వాడి వర్కర్స్ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పూనుకోవడం సరికాదన్నారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, ప్రాజెక్టు అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, యూనియన్ నాయకులు కవిత, లక్ష్మీ రాజ్యం, మంగ లక్ష్మీ, రమణమ్మ, జయ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల:అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదని టిడిపి మండల అధ్యక్షులు జానకి శ్రీను, వేచనపు జనార్ధన్ విమర్శించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం తక్షణమే దిగివచ్చి వారి న్యాయమైన సమస్యలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, సుంకర బాబ్జి, కసిరెడ్డి ఏసు, సిపిఎం నాయకులు దేవిడ్‌రాజు పాల్గొన్నారు.

అంగన్వాడీల భిక్షాటన

యస్.రాయవరం:మండల కేంద్రంలో అంగన్‌వాడీలు భిక్షాటన చేపట్టారు. ప్రభుత్వం తమ ఆకల బాధలు తెలుసుకుని సహాయం చేయాలని భిక్షాటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సీతారత్నం, లక్ష్మి, సత్యవతి, పద్మ పాల్గొన్నారు.

గొలుగొండ: మండల కేంద్రంలో 24వ రోజుకు అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు ఎల్.గౌరి మాట్లాడుతూ, 24 రోజులుగా తమ సమస్యలపై అంగన్వాడీలు పోరాటం చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:పట్టణంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ, న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఏపి అంగ్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకులు డి.మహాలక్ష్మీ, సామ్రాజ్యం, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో భిక్షాటన